1st Happy Work Anniversary. Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# కాంగ్రెస్ ప్రచారం చేసుకోలేకపోతోందా?



- కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్
- గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి
- ఇందులో భాగంగా పలు హామీలను అమలు చేసింది
- వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు.
- కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు
- అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతల భావన



2

తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్‌పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు.

# రేవంత్‌వి దొంగ మాటలు

- సీఎం రేవంత్ ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా
- రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...
- 12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్
- ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారు
- బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.



రంగారెడ్డి/ మహబూబ్‌నగర్

తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. "రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన" అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేదన్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు. - మిగతా3లో



## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు

- సీఈసీ ఎంపికపై విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య
- కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం.

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి

- షీల్డ్ 2025 ప్రారంభోత్సవంలో సీఎం
- సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యం
- దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా
- ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు.
- సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది



హైదరాబాద్

దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జరిగిన షీల్డ్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన - మిగతా3లో

# మహా కుంభ్‌కాదు.. మృత్యుకుంభ్'



- సీఎం మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు
- 'కుంభమేళాకు వెళ్లి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు
- యూపీ సర్కార్ వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసింది
- సామాన్యుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు
- నేను మహా కుంభమేళాను గంగామాతకు గౌరవ సూచికంగా భావిస్తున్నాను

# ఎస్సీ వర్గీకరణ అంశం... ఏకసభ్య కమిషన్ కాలపరిమితి పొడిగింపు

- ఎస్సీ వర్గీకరణ అంశంపై జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్
- షమీమ్ అక్తర్ కాలపరిమితిని మార్చి 10 వరకు పొడిగించిన ప్రభుత్వం
- గతంలో ఒకసారి గడువు పొడిగించిన ప్రభుత్వం



# అక్రమ వలసదారులను ఎలా గుర్తిస్తారంటే



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను ఆ దేశం నుంచి పంపిస్తున్నారు. ఇందుకోసం దేశమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వందల మందిని తరలించారు. ఇటీవలే 312 మందితో భారత్‌కు కూడా ఓ విమానం వచ్చింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన అక్రమ వలసదారులు ఉన్నారు. వారంతా స్వదేశానికి వచ్చారు. అమెరికా ఎవరిని బహిష్కరిస్తుంది.. మళ్లీ వారు అక్కడకు వెళ్లొచ్చా అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే వివరాలను మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది. అనధికారికంగా ఉంటున్నవారినే బహిష్కరిస్తారని చాలా మంది భావిస్తున్నారు. అయితే దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్‌షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితుల్లో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన వారు, వీసా గడువు ముగిసినా దేశంలో ఉంటున్నవారిని వారి దేశాలకు పంపించవచ్చు. తాత్కాలిక వీసాపై అమెరికాకు వెళ్లి అక్కడే నిబంధనలకు విరుద్ధంగా ఉంటున్నవారిని కూడా బహిష్కరిస్తుంది. అక్రమ వలసదారులే కాకుండా అమెరికాలోని గ్రీన్‌కార్డు హోల్డర్లు, తాత్కాలిక వీసా హోల్డర్లు కూడా బహిష్కరణకు గురికావొచ్చు. అయితే ఈ కోవలోకి వచ్చే వక్తులు నేరాలకు పాల్పడినట్లు నిరూపణ కావాలి. ఈ నేరాలలో తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్ తీసుకోవడం, తిరగడం, హింసాత్మక నేరాలకు పాల్పడడం వంటివి ఉన్నాయిఅనైతిక చర్యలతో కూడిన నేరానికి పాల్పడిన వ్యక్తిని బహిష్కరించడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది అమెరికాలో నివసించిన మొదటి ఐదేళ్లలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడడం, రెండోది వేర్వేరు కేసుల్లో రెండు లేదా అంతకన్నా ఎక్కువ అనైతిక నేరాలకు పాల్పడడం, రెండోదానికి కాలపరిమితి లేదు. అయితే అనైతిక చర్యలతో కూడిన నేరం అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. వీటిలో మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణ లేదా దోపిడీకి కారణమయ్యే వారు, భార్యాభర్తల మధ్య హింస మొదలైనవి. అమెరికా ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ)కు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ (ఈఆర్వో) అధికారులు ఆ దేశంలో వలస చట్టాలను అమలు చేసే పనిలో ఉంటారు. ఈ అధికారులు నేషనల్ సెక్యూరిటీ వ్యవహారాలు చూస్తుంటారు. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. ఇమిగ్రేషన్ అమలు ప్రక్రియ అన్ని దశలను ఈఆర్వో నిర్వహిస్తుంది. బహిష్కరణకు అర్హత ఉన్నవారి గుర్తింపు, అరెస్టు, నిర్బంధం, వారి దేశాలకు పంపిచే ప్రక్రియ తదితరాలు ఉంటాయి. ఇక బహిష్కరణకు అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి లక్ష్య(టార్గెటెడ్), గూఢచార కార్యకలాపాలను ఈఆర్వో నిర్వహిస్తుంది. క్రిమినల్ అరెస్ట్ వారెంట్‌లను అమలుఏయడం, బహిష్కరణకు అర్హత ఉన్న వ్యక్తుల అరెస్టులతోపాటు ఇమ్మిగ్రేషన్ సంబంధిత క్రిమినల్ చర్యల కోసం ప్రాజిక్యూషన్ ప్రారంభించే అధికారం ఈఆర్వోకు ఉంది. ఈఆర్వో విభాగం అదుపులోకి తీసుకున్న వ్యక్తులను ప్రధానంగాఎండు వర్గాలుగా విభజిస్తారు. ఒకటి అమెరికా పౌరసత్వం ఉన్నవారు, రెండోది అమెరికాలో వారి నేర చరిత్ర ఆధారంగా నిర్ణయిస్తారు..

### అమెరికాలో అమ్మకానికి ఇళ్లు
### 90 రోజుల్లో 1200 ఇళ్లు

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. జనవరి 20న ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే ఆయన ఎన్నికల హామీలు నెరవేర్చడంపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే మేక్ అమెరికా గ్రేట్ ఎగై న్ నినాదంతో ముందుకు వెళ్తున్నారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. ప్రధానంగా అక్రమ వలసదారులను ఖైదీల్లా స్వదేశాలకు పంపుతున్నారు. జన్మతః సిటిజన్‌షిప్ రద్దు చేశారు. మరోవైపు కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించారు. స్టీల్, అల్యూమినియం దిగుమతిపైనా భారీగా పన్ను విధించారు. ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచదేశాలతోపాటు అమెరికాలో ఉంటున్న విదేశీయులు ఇబ్బంది పడుతున్నారు. ఆ దేశ ప్రజలు కూడా భయపడుతున్నారు. దీంతో వాషింగ్‌టన్ డీసీలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం అవుతోంది. దీంతో వేల ఇళ్లను అమ్మకానికి ఉంచారు. అమెరికా రాజధాని వాషింగ్‌టన్ డీసీలో 14 రోజుల్లో 4,271 కన్నా ఎక్కువ ఇళ్లను అమ్మకానికి ఉంచారు. ఈవిషయాన్ని ఒక ఎక్స్ యూజర్ సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఎలుకలు పారిపోతున్నాయి. అని కాప్షన్ ఇచ్చాడు. నగరవాసులు తమ వసుత్వులు సర్దుకుని సామూహికంగా నగరం విడిచి వెళ్లిపోతున్నారని తెలిపారు. ఈ వలసలకు కారణం ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అని స్థానికులు చెబుతున్నారు. నగరంలో, చుట్టుపక్కలక అమ్మకానికి ఉన్న 14,825 ఇళ్లను చూపించే ఫొటోలు కూడా సోషల్ మీడియాలో షేర్‌చేశారు. నగరంలో 500లకుపైగా ఇళ్లు, రూ.8 కోట్లకన్నా ఎక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయి వెల్లడించారు. అమెరికన్లను సురక్షితంగా ఉంచే విధానాలపై పనిచేసే థింక్ ట్యాంక్ అయిన సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీలో పనిచేస్తున్న సీనియర్ విశ్లేషకుడు తెలిపారు. ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్లేస్ అయిన జిల్లోలో అమ్మకానికి ఉన్న ఇళ్ల జాబితాను మరో ఎక్క యూజర్ షేర్ చేశాడు. ఏడు రోజుల్లో 201, 14 రోజుల్ల 378, 30 రోజుల్లో 706, 90 రోజుల్లో 1,198 కొత్త ఇళ్లు అమ్మకానికి వచ్చినట్లు వివరించాడు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఎక్స్‌లో పోస్టు చేశాడు. అక్రమ వలసదారులను తరలిస్తుండడంతో వారంతా అప్పటికే కొనుగోలు చేసిన ఇళ్లను అమ్మకానికి పెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో ఇళ్ల అమ్మకాలు పెరుగుతున్నాయి.

# ఆసియాను శాసిస్తున్న ఇండియన్ బిలీయనీర్స్



**న్యూఢిల్లీ :** ఆసియాలోని సంపద చార్టులలో భారతీయులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కొన్నేళ్లుగా అగ్రస్థానంలో ఉంటున్నారు. తాజాగా ఈ జాబితాలో పలు భారతీ కుటుంబాలు కూడా చేరాయి. ప్రపంచంలో అత్యంత ధనవంతుడు టెస్లా, స్పేస్ ఎక్, ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్. ప్రస్తుతం డోస్ చైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నారు. కానీ, రెండేమూడేళ్లుగా మస్కే అగ్రస్థానంలో ఉంటున్నారు. ఇక ఆసియా ధనవంతుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ టాప్ వన్‌లో ఉన్నారు. ఆయనతో అనేక మంది పోటీ పడుతున్నా.. అగ్రస్థానంలో అంబానీ కుటుంబమే ఉంది. తాజాగా బ్లూమ్‌బెర్గ్ ఆసియాలో అత్యంత సంపన్నులైన 20 జాబితా విడుదల చేసింది. ఇందులో ఆరుగురు భారతీయులు ఉన్నారుఅంబానీ కుటుంబం 90.5 బిలియన్ డాలర్ల సంపదతో బ్లూమ్‌బెర్గ్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఈ కుటుంబానికి చెందిన ప్రధాన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్. దివంగత పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ కుమారుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలో ఈ సంస్థ ఉంది. అతని నివాసం, 27 అంతస్తుల భవనం, ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన ప్రైవేట్ నివాసంగా పిలువబడుతుంది. జాబితాలో రెండోస్థానంలో థాయిలాండ్‌లోని చీరవనాంట్ కుటుంబం, మొత్తం సంపద 42.6 బిలియన్ డాలర్లు. ఇది అంబానీల సంపదలో సగం కంటే తక్కువ. ఈ కుటుంబం ఆహారం, రిటైల్ మరియు టెలికాం యూనిట్లను నిర్వహించే చారోయెన్ పోక్‌ఫాండ్ గ్రూప్‌ను కలిగి ఉంది. బ్యాంక్ సెంట్రల్ ఆసియాతో వారి విజయం, పొగాకు వ్యాపారంతో వారి ప్రారంభం కారణంగా ఇండోనేషియాకు చెందిన హార్టోనో కుటుంబం 42.2 బిలియన్ల డాలర్ల సంపదతో తదుపరి స్థానంలో ఉంది. జాబితాలో నాల్గవ స్థానంలో భారతదేశానికి చెందిన మిస్త్రీ కుటుంబం ఉంది, ఈ కుటుంబం సంపద 37.5 బిలియన్ల డాలర్లు. ఈ కుటుంబానికి చెందిన షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఇంజనీరింగ్ నిర్మాణంతో సహా బహుళ రంగాలలో పనిచేస్తుంది. భారతదేశంలోని అతిపెద్ద సమ్మేళన సంస్థలలో ఒకటైన టాటా గ్రూప్‌లో ఈ కుటుంబం గణనీయమైన వాటాను కలిగి ఉంది. ఐదవ స్థానంలో హాంకాంగ్‌లోని అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లలో ఒకటైన సన్ హంగ్ కై ప్రాపర్టీస్‌ను కలిగి ఉన్న హాంకాంగ్‌కు చెందిన క్వాక్ కుటుంబం ఉంది. ఈ కుటుంబ సంపద 35.6 బిలియన్ల డాలర్లుతైవాన్‌కు చెందిన త్సాయ్ కుటుంబం 30.9 బిలియన్ల డాలర్లతో ఆరవ స్థానంలో ఉంది. ఈ కుటుంబ సంపద ప్రధానంగా కాథే లైఫ్ ఇన్సూరెన్స్ మరియు ఫుబన్ ఇన్సూరెన్స్ నుండి వచ్చింది, అదే సమయంలో రియల్ ఎస్టేట్ మరియు టెలికాం వంటి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది. భారతదేశానికి చెందిన జిందాల్ కుటుంబం 28.1 బిలియన్ల డాలర్ల నికర విలువతో ఏడవ స్థానంలో ఉంది. ఇది ఉక్కు, శక్తి, సిమెంట్ మరియు క్రీడలు వంటి రంగాలలో వ్యాపార ప్రయోజనాలను కలిగి ఉన్న ప్రసిద్ధ ??క జిందాల్ గ్రూప్‌ను కలిగి ఉంది. థాయ్‌లాండ్‌కు చెందిన యూవిధ్య కుటుంబం ఎనిమిదో స్థానంలో నిలిచింది, వీరికి టీసీపీ గ్రూప్ ఉంది. వీరి సంపద 25.7 బిలియన్ల డాలర్లు. ఈ గ్రూప్ రెడ్ బుల్ అనే ఎనర్జీ డ్రింక్‌ను ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేస్తుంది. బిర్లా కుటుంబం జాబితాలో తొమ్మిదవ స్థానంలో ఉంది. 23.0 బిలియన్ల డాలర్ల నికర విలువతో, ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్థిక సేవలు, మెటల్ మరియు రిటైల్ వంటి పరిశ్రమలలో ఆసక్తిని కలిగి ఉంది. శామ్‌సంగ్‌ను నడుపుతున్న దక్షిణ కొరియాకు చెందిన లీ కుటుంబం 22.7 బిలియన్ల డాలర్ల సంపదతో జాబితాలో పదవ స్థానంలో నిలిచింది. అలాగే, బజాజ్, హిందూజా కుటుంబాలు వరుసగా 20.1 బిలియన్లు 15.2 బిలియన్ల డాలర్ల నికర విలువతో ప్రపంచ వ్యాపార వేదికపై భారతదేశం ప్రభావాన్ని ప్రదర్శిస్తూ టాప్ 20లో ఉన్నాయి.

# సీఎంతో విభేదాలపై ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు



**ముంబై:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు, ఆయన డిప్యూటీ ఏక్‌నాథ్ షిండేకు మధ్య 'ప్రచ్ఛన్న యుద్ధం' జరుగుతోందా? 20 మంది శివసేన వర్గం ఎమ్మెల్యేల భద్రతను 'వై ప్లస్' క్యాటగిరికి తగ్గించడం, రాయ్‌గఢ్, నాసిక్‌లకు ఇన్‌చార్జుల నియామకంపై షిండే శివసేన అభ్యంతరం తెలవడం వంటి వరుస పరిణామాల నేపథ్యంలో ఇద్దరి మధ్యా వ్యవహారం చెడిందనే ఊహాగానాలు ఉపందుకుంటున్నాయి. దీనిపై ఏక్‌నాథ్ షిండే ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. సీఎం, డిప్యూటీ సీఎం మధ్య "కోల్డ్ వార్" నడుస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలపై షిండే స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి "కోల్డ్ వార్" లేదన్నారు. "ఠండా ఠండా కూల్ కూల్" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. "ఎలాంటి కోల్డ్ వార్ లేదు. మాదేమీ మహా వికాస్ అఘాడి (విపక్ష కూటమి) కాదు, ఇండి కూటమి కాదు. రాష్ట్ర ప్రగతి కోసం మేము సమష్టిగా పనిచేస్తున్నాం" అని ఏక్‌నాథ్ షిండే వివరణ ఇచ్చారు.

20 మంది ఎమ్మెల్యేల భద్రత కుదింపు

సీఎం ఫడ్నవిస్ నేతృత్వంలో రాష్ట్ర హోం శాఖ ఇటీవల శివసేనకు చెందిన 20 మంది అధికార ఎమ్మెల్యేల 'వై' కేటగిరి భద్రతను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. బీజేపీ, ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేల భద్రతను కూడా తగ్గించనుంది. అయితే షిండే వర్గంతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువనే చెప్పాలి.

## మహా కుంభ్‌కాదు.. మృత్యుకుంభ్'




**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంగమం 'మహాకుంభ మేళా'ను మహా కుంభ్ కాదు.. మృత్యుకుంభ్ అని వ్యాఖ్యానించారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇవాళ అసెంబ్లీలో మమతా బెనర్జీ కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై స్పందించారు. 'కుంభమేళాకు వెళ్లి భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు.. యూపీ సర్కార్ వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసింది. సామాన్యుల కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. నేను మహా కుంభమేళాను గంగామాతకు గౌరవ సూచికంగా భావిస్తున్నాను. కానీ పేదలకు కనీస సదుపాయాలు లేవు. వీఐపీల కోసం మాత్రమే ఏర్పాట్లు చేశారు. తొక్కిసలాటలో మరణించిన బాధిత కుటుంబాలకు ఇప్పటి వరకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా అందలేదు. పోస్ట్‌మార్టం చేయకుండా మృతదేహాల్ని వారి కుటుంబాలకు అప్పగించారు. పోస్టుమార్టం చేసి, డెత్ సర్టిఫికెట్ జారీ చేస్తేనే కదా ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా అందేది. బాధిత కుటుంబాలు ఇప్పుడు ఎక్స్ గ్రేషియా ఎలా పొందుతారు' అని ప్రశ్నించారు. కాగా, ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 ప్రారంభమైన మహాకుంభ మేళా 45 రోజులపాటు అంటే ఫిబ్రవరి 26వరకు కొనసాగనుంది.

## అర్ధరాత్రి నిర్ణయం సరికాదు



**న్యూఢిల్లీ:** భారత ప్రధాన ఎన్నికల కమిషన్‌గాజ్ఞానేశ్ కుమార్ ఎంపికైన కొద్ది గంటలకే ఎంపిక కమిటీలో సభ్యుడైన విపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. సీఈసీ ఎంపికపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా అర్ధరాత్రి వేళ నిర్ణయం తీసుకోవడం అగౌరవప్రదమైన చర్య అవుతుందన్నారు. సామాజిక మాధ్యమం "ఎక్స్" వేదికగా రాహుల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. "సీఈసీ ఎంపిక కమిటీ సమావేశంలో మోదీ, అమిత్‌షాకు అభ్యంతరాల నివేదకను అందజేశాను. కార్యనిర్వాహక వర్గం జోక్యం లేని స్వతంత్ర ఎలక్షన్ కమిషన్‌లో ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషన్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కీలకం. ఎంపిక కమిటీ నుంచి సీజేఐను తొలగించడం ద్వారా మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించింది. ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై లక్షలాది మంది ఓటర్ల ఆందోళనకు కారణమవుతోంది" అని రాహుల్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్, జాతి నిర్మాతల సిద్ధాంతాలకు కట్టుబడటం, ప్రభుత్వాన్ని జవాబుదారీని చేయాల్సిన బాధ్యత ఒక ప్రతిపక్ష నేతగా తనకు ఉందని రాహుల్ చెప్పారు. కమిటీ కూర్పు, ప్రక్రియను సుప్రీంకోర్టులో సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌పై మరో 48 గంటల్లోనే విచారణ జరగాల్సి ఉండగా రాత్రికి రాత్రి ప్రధాని, హోం మంత్రి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం సోమవారంనాడు ఇదే రకమైన డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈనెల 19న తుది తీర్పు రానుందనీ, అంతవరకూ సీఈసీ నియామక ప్రక్రియను వాయిదా వేయాలని ఆ పార్టీ కోరింది. అయితే, యథాప్రకారం భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేష్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి పేర్లను త్రిసభ్య కమిటీ ఖరారు చేసింది. ఆ పేర్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ పంపగా ఆమె వెంటనే ఆమోదించారు

## ఢిల్లీ సీఎం ప్రమాణానికి కేజ్రీవాల్‌కు ఆహ్వానం



**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో నూతన ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ జోరుగా సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత కేజ్రీవాల్‌ను సీఎం ప్రమాణ స్వీకార మహోత్సవానికి పిలుస్తారా లేదా అనే ప్రశ్న చాలామంది మదిలో మెదులుతోంది. ఇప్పుడు దీనికి సమాధానం దొరికింది. బీజేపీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీ సమన్వయకర్త, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను, మరో మాజీ ముఖ్యమంత్రి అతిశీని ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. నూతన సీఎం ప్రమాణస్వీకారోత్సవానికి ఢిల్లీలోని లక్షమంది చోటామోటా నేతలను బీజేపీ ఆహ్వానించనుందని తెలుస్తోంది. అయితే కొత్త సీఎం ఎవరనేది బీజేపీ అధిష్టానం ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ ప్రమాణస్వీకారానికి సన్నాహాలు ముమ్మరమయ్యాయి. బీజేపీ నేతలు వినోద్ తావ్డే, తరుణ్ చుగ్, వీరేంద్ర సచ్‌దేవ్ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. ఫిబ్రవరి 19న జరగబోయే బీజేపీ ఎమ్మెల్యేల సమావేశంలో ఢిల్లీ సీఎంగా ఎవరిని ఎంపిక చేయనున్నారనేది వెల్లడికానుంది. తొలుత ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 19న నిర్వహించాలని బీజేపీ అధిష్టానం భావించింది. తరువాత ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 20న నిర్వహించాలని నిశ్చయించారు. ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పేరుపై తుది నిర్ణయం తీసుకునేందుకు బీజేపీ కేంద్ర పరిశీలకులను నియమించనున్నదని సమాచారం. ఈ పరిశీలకులు ఢిల్లీ అసెంబ్లీ ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తారు. వీటి ఆధారంగా పార్టీ ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పేరును ప్రకటిస్తుంది. కాగా ముఖ్యమంత్రి రేసులో న్యూఢిల్లీ ఎమ్మెల్యే ప్రవేశ్ వర్మ, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, రేఖ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్ పేర్లు ముందు వరుసలో ఉన్నాయని తెలుస్తోంది.

# సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండి పోతారు

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18:** సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెం మెట్,మక్దుం నగర్,లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించిన కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతిని నేడు గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించారు . ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నర్సయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970 లో ఆ కామ్రేడ్ సత్తయ్య సిపిఐ పిలుపునిచ్చిన భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్య కు దక్కుతుందని, కామ్రేడ్ సత్తయ్య కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాది మంది ఇక్కడ నివసించడానికి కారణమైందని కావున ప్రతి ఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసి వారిని ప్రజల్లో చిర స్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని అది సిపిఐ పార్టీ ఇచ్చిన స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు. వారి సహచరులు బాల నర్సయ్య వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించగా ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్డ గూడూరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా బొమ్మ గాని అంజమ్మ

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన బొమ్మగాని అంజమ్మ సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ విలేకరులతో మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు పైల్ల సోమిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్ రావు ,జిల్లా మహిళా ప్రధాన సెక్రటరీ పన్మటి దుర్గ ,జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రసిడెంట్ రాచకొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లంభట్ల రవిందర్ రావు , లక్ష్మీదేవి కాల్వ మాజీ ఉపసర్పంచ్ కన్నె బోయిన గంగరాజు ,యూత్ నాయకులు కప్పల రాజేష్, లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏ ఎన్నికలైన గెలుపు కోసం పనిచేస్తానని తెలిపారు



# పాత కక్షలతో వ్యక్తిని చంపిన కేసులో 17 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 18**: పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగిందని అడ్డ గూడూరు నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో 2017 లో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన విషయంలో 17 మంది నిందితులకు గురువారం నల్గొండ లోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు గురువారం జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు .ఈ కేసులో వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటనలో మృతుడు బట్ట లింగయ్య గతంలో అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మరణానికి కారణమై బెయిలు మీద బయటకు రావడం జరిగిందని ఆ పగను మనసులో ఉంచుకున్న అతని కుటుంబ సభ్యులు మరియు తోటి కులస్థులు దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో మృతుడు బట్ట లింగయ్య కుటుంబంతో సహా పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో గతంలో తన వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎదురు కాగా వారు క్షణికావేశంలో ఉద్రేకానికి లోనై, దుర్భాషలాడుతూ విచక్షణా రహితంగా, సామూహికంగా భౌతిక దాడికి పాల్పడడం మూలంగా తీవ్ర గాయాల పాలై మృతి చెందడం జరిగింది. ఈ ఉద్రిక్త ఘటన గురించిన సమాచారం అందిన తక్షణమే రంగంలోకి దిగిన అడ్డ గూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు యూ /యస్ 147, 302, 323 504 ఆర్ / డబ్ల్యూ 149 &109 ఐపిసి & సెక్షన్ 3(1)(r)(s),3(2)(va) ఎస్సీ ఎస్టీ చట్టం, మరియు అడ్డ గూడూరు స్టేషన్ ఎస్సీ నెం 45/2018 ప్రకారం కేసు నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం అయింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎస్.రమేష్ ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా వేగవంతంగా నిర్వర్తించి, పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అఖిల వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలన అనంతరం నల్గొండ లోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ కేసులో 17 మంది నిందితులు ఒక్కొక్కరికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.6000/- జరిమానా విధించడం జరిగిందని అడ్డ గూడూరు ఎస్సై నాగరాజు తెలిపారు.



# ఉడికించిన చికెన్ గుడ్లు తినడంతో ఎటువంటి ఇబ్బందులూ ఉండవు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18:** మెట్ పల్లి మండలం లో బ్రాయిలర్, లేయర్ కోళ్ల ఫారాలు లో దాదాపు 5,20,000 కోళ్లు ఉన్నాయని ఇతర రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ సోకినట్టు వార్తలు వస్తున్న క్రమంలో పశు సంవర్ధక శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కోళ్ల ఫారం లను మెట్ పల్లి మండలం పశు వైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ సందర్శించి వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కోళ్ల ఫారాలు యజమానులకు వివరించారు .పశు సంవర్ధక శాఖ అప్రమత్తమై అధిక సంఖ్యలో కోళ్లు చనిపోతే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని పౌల్ట్రీ రైతులను కోరారు బర్డ్ ఫ్లూ నేపథ్యం లో చికెన్, కోడి గుడ్లు తింటే మనుషులకు వ్యాధి సోకే ప్రమాదం ఉందని అపోహ ఉందని కాని సరిగ్గా ఉడికించిన గుడ్లు, మాంసం నిర్భయంగా తినవచ్చని 70C వద్ద వైరస్ చనిపోతుందని కావున చికెన్ గుడ్లు తినడంతో ఎటువంటి ప్రమాదం లేదని అన్నారు పూర్తిగా ఉడకని గుడ్లు, మాంసం తినకూడదని కోళ్ల నుంచి వైరస్ మనిషికి సోకదని కోళ్లతో దగ్గరగా పని చేసే పౌల్ట్రీ వర్కర్స్ కి దగ్గు జలుబు వంటి ఫ్లూ లక్షణాలు కనిపించే అవకాశం ఉందని శానిటైజర్ తో చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే సరిపోతుందని అన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన తీన్మార్ మల్లన్న

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** హన్మకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల నాగరాజు అనే యువకుడికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం తో తీన్మార్ మల్లన్న టీం సోషల్ మీడియా ఇంచార్జి కొలుగూరి ప్రవీణ్ కుమార్, తీన్మార్ మల్లన్న కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వీడియో కాల్ ద్వారా పుల్ల నాగరాజు ను పరామర్శించిన తీన్మార్ మల్లన్న పది వేల రూపాయల ఆర్థిక సహాయం ను తన టీం సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం సోషల్ మీడియా ఇన్చార్జి కొలుగూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తీన్మార్ మల్లన్న ఆపన్న హస్తం అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. బాధితుడు పుల్ల నాగరాజు తనకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ధన్యవాదాలు తెలిపారు.



# సాతారం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 18:** మల్లాపూర్ మండలం లోని సాతారాం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇందులో ఒకటి పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద, మరొకటి వెంపేట లో పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. వీటి యజమానులు ప్రశాంత్, అర్ష మురళి, డ్రైవర్ బాలయ్య ల పై మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి,తదుపరి చర్యల నిమిత్తం ఇసుకను తహసీల్దార్ ట్రాక్టర్ యాజమానుల పై చర్యల నిమిత్తం కోర్టు కు పంపినట్లు సిఐ తెలిపారు. మెట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్, లారీ ల యజమానులు మానుకోవాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు

# మహాదేవ్ పూర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో మంగళవారం కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికి మంథని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారి రావుల రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ కు గత ప్రభుత్వాలు టిఆర్ఎస్, కాంగ్రెస్ నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులను మభ్యపెట్టి మోసం చేశాయని ఈ రాష్ట్రం లో ప్రతిపక్ష పాత్ర పోషించాలంటే బీజేపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలి కి పంపించాలని అయన అన్నారు . ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు రాం శెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఆకుల శ్రీధర్, పచ్చిస్ ప్రభారీ లు, వంశీ, శ్రవణ్, సాగర్ల రవి,సంతోష్ నాగుల సాయి శ్రీకాంత్ నాగరాజు నస్పూరి సాయి, శేఖర్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మండల తహసిల్దార్ కార్యాలయం పక్కన స్థలాన్ని పరిశీలించారు . ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి పర్వతాలు,తహశీల్దార్ మురళి కృష్ణ, ఎంపిడివో వి నారయణ,ఎంపిఓ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ, పిఎస్ నంద కిషోర్ పాల్గొన్నారు

# పిసిబి అధికారుల నిర్లక్ష్యం తో వాయు కాలుష్యంతో తండా వాసులు విలవిల

**కలుషితమవుతున్న భూగర్భ జలాలు**

**నిబంధనలు పాటించని రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్ పరిశ్రమ**



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 18:** రాంకీ వెస్ట్ మేనేజ్ మెంట్ నుంచి విడుదల అవుతున్న వాయు కాలుష్యం దుండిగల్ తండా వాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. ఓ వైపు రాంకీ పవర్ ప్లాంట్ నుంచి విడుదల అవుతున్న దట్టమైన పొగ మరో వైపు నిబంధనలకు విరుద్ధంగా భూగర్భంలో కి డంపింగ్ చేస్తున్న కెమికల్ వ్యర్థాలతో తండా వాసులు విలవిలలాడుతున్నారు.గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. డంపింగ్ యార్డులో సమీప కంపెనీల నుంచి నిత్యం విడుదల అవుతున్న కెమికల్ వ్యర్థాలను డంపింగ్ చేస్తుండడంతో దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నారన్నారు, రాంకీ పరిశ్రమపై చర్య తీసుకోవాలని, డంపింగ్ యార్డు ను ఇక్కడ నుండి తొలగించాలన్నారు.

**పట్టించుకోని పీసీబీ అధికారులు..**

దుండిగల్ తండా-2, గాగిల్లాపూర్ తండాలు కాజిపల్లి పారిశ్రామిక వాడకు ఆనుకొని ఉన్న గిరిజన తాండా లు పరిశ్రమల నుండి విడుదల అవుతున్న కెమికల్ వ్యర్థాలను రాంకీ సంస్థకు పంపాల్సి ఉంటుంది.అలా పంపడం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో కెమికల్ వ్యర్థాలను దుండిగల్ తండా పక్కనే ఉన్న డంపింగ్ యార్డులో రాత్రికి రాత్రి డంపింగ్ చేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతూ స్థానిక ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.పీసీబీ అధికారులకు కెమికల్ వ్యర్థాల డంపింగ్ పై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పీసీబీ అధికారుల పరోక్ష సహకారంతోనే విచ్చల విడిగా వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# విజ్ఞాన్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల ఇంటర్నెల్ మార్కుల తనిఖీ



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి జి. కృష్ణ హరి అధ్వర్యంలో ఉపాధ్యాయులు, అధికారులు పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ పరీక్షల మార్కులను తనిఖీ చేశారు. మార్చి 21 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు వార్షిక పరీక్షల్లో కలపనున్నందున విద్యార్థుల రికార్డులను వారు పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల రికార్డుల్లో వేసిన మార్కులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల, పాఠశాల పరిస్థితులను కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ లను విద్యాశాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డి పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహరా చారి, బొప్పాపూర్ హై స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అల్మాస్‌పూర్ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ కె.లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## సిబ్బంది లేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భీమారం మండల ఎమ్మార్వో కార్యాలయం





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 18:** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో భీమారం నూతన మండలం గా ఏర్పడింది. ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు అనేక సమస్యల్లో కొట్టు మిట్టాడుతుంది స్థానిక రెవెన్యూ కు సంబంధించిన సమస్యలపై ఎన్నిసార్లు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన శూన్యం అక్రమ ఇసుక రవాణా మాఫియా గురించి ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోగా మాకు సరిపోయే సిబ్బంది లేకపోవడంతో మాకే ఇబ్బందులు అవుతున్నాయన్న సమాధానం. ఒకవేళ అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నా కొందరు అధికారులు మరియు స్థానిక నాయకుల ప్రోద్బలం తో ఎంతో కొంత డీడీ తీసుకొని దానిని ఎవరికీ తెలియ కుండానే నడిపించేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇసుక ట్రాక్టర్ పట్టి వేసిన విషయాలు కూడా విలేకరులు వివరాలు అడిగితే చెప్పని పరిస్థితి ఇప్పటికైనా అధికారులు తమ తీరు మార్చుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## మెట్ పల్లి ఎక్సైజ్ సీఐ వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18:** అక్రమ వసూళ్లకు తెరలేపిన మెట్ పల్లి ఎక్సైజ్ సిఐ వినోద్ రాథోడ్ వైఖరిని ఖండించిన స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళవారం తాజాగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు ఏం డి రైసుద్దీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా కొందరు అధికారులు తమ తీరు మార్చుకోకుండా అక్రమ సంపాదనే తమ వృత్తిగా భావిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, అధికారి వినోద్ రాథోడ్ సైతం అదే దారిన పయనిస్తున్నారని మండిపడ్డారు. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే మెట్ పల్లి పట్టణంలో బహిరంగ మద్యపానాన్ని అరికట్టడంలో విఫలమైన అధికారి వినోద్ రాథోడ్.. వైన్స్, బెల్ట్ షాపులు నిర్వాహకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడడం విమర్శలకు తావిస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి అవినీతి అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేదంటే ఖచ్చితమైన ఆధారాలతో నివేదిక రూపొందించి సీఎం రేవంత్ రెడ్డి కి సమర్పిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, ఖాజా అజీమ్, పొన్నాల ఎల్లేష్, షేర్ భరత్, విజయ్ పాటిల్, సంతోష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## 17 బ్రిడ్జిల నిర్మాణంపై సర్వే.. మరో నెలలో సర్కార్‌కు రిపోర్ట్

**హైదరాబాద్,** ఫిబ్రవరి 18: మూసీ ప్రక్షాళనకు సంబంధించి తెలంగాణ సర్కార్ మరో ముందడుగు వేసింది. మూసీ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించింది. మూసీపై ఉన్న 17 బ్రిడ్జిలను మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సర్వే చేయిస్తోంది. నిజాం కాలంలో కట్టిన బ్రిడ్జిల పటిష్టతను ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలిస్తున్నారు. రీబౌండ్ హ్యామర్ టెస్ట్, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్, డైనమిక్ లోడ్ టెస్టింగ్‌ను సంస్థ నిర్వహిస్తోంది. నాగోల్, ఇమ్లి బండ్, ముస్లింజంగ్, నయాపూల్, పురాణాపూల్, టిప్పు ఖాన్, బాపూఘాట్, అత్తాపూర్, చాదర్ఘాట్, గోల్నాక, సాలార్జంగ్ ప్రాంతాల్లో నిర్మించిన బ్రిడ్జిలను సంస్థ ప్రతినిధులు పరిశీస్తున్నారు. బ్రిడ్జిల పటిష్టతపై మరో నెలలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనున్నారు. చాధర్ ఘాట్ బ్రిడ్జి హైట్ పెంచాలని నివేదికను సిద్ధం చేసింది సంస్థ. మూసీ పైనున్న బ్రిడ్జిలను వారసత్వ కట్టడాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. అవసరం అయితేనే పూర్తిగా కూల్చి... వాటి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. మూసారాంబాగ్ హై లెవెల్ బ్రిడ్జి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మరో మూడు నెలల్లో మూసరాం బాగ్ హై లెవెల్ బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. దీన్ని 29.5 మీటర్ల పొడవు, 6 లేన్లతో 20 మీటర్ల క్యారేజ్ వే, 3.5 మీటర్ల ఫుట్ పాత్‌తో నిర్మాణం జరుగుతోంది. దాదాపు రూ.65 కోట్లతో ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది.

## 'కేసీఆర్ హీరో అయితే ఎందుకు గెలవలేదు'

**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కులగణన వందశాతం సరిగా చేసిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం(ఫిబ్రవరి 18) మీడియాతో సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు.'అసలు కులగణ మీద బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉంది. దేశంలోనే ఇదే మొదటిసారి కదా బీసీ కులగణ చేసింది. సమగ్ర కుటుంబ సర్వే అఫీషియల్ రికార్డు లేదు.అసెంబ్లీలో పెడితే రికార్డులో ఉండేది. ప్రజలతో మమేకమైన వాడే నాయకుడు అవుతాడు.కులం,మతం తో సంబంధం ఉండదు.బీజేపీ బీసీ కులగణకు వ్యతిరేకమని అందరికి తెలిసిందే. రాజకీయం,ప్రభుత్వ సంస్థలు ఇతర వ్యవస్థలపై సైతం నమ్మకం తగ్గుతుంది.ఉచితాలపై ఒక కఠినమైన చట్టం రావాల్సిందే. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టి పథకాలు ఉండాలి.ఈ ప్రభుత్వ పాలన పర్వాలేదు.కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే.తెలంగాణ ఉద్యమం నడిపించింది వాస్తవమే.కానీ 4కోట్ల ప్రజల హీరో అంటే.. మరి ఎన్నికల్లో 4 కోట్ల ప్రజలు ఓట్లు వేయలేదు కదా..నువ్వు నేను కోరుకుంటే ఎన్నికలు రావు.ప్రభుత్వం పడిపోతుంది అంటే అది అధికారం కోల్పోయిన బాధలో

## ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా

# పట్టణంలో అభిమానుల విస్తృత ప్రచారం







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 18:** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన అభిమానులు సూచించారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారాన్ని చేస్తున్న కొందరికి గుణపాఠం చెప్పాలనే లక్ష్యంతోనే విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణ పోటీ చేస్తున్నందుకు తనకు మద్దతు ఇవ్వాలని పెర్కొన్నారు. ఈ ఎన్నికల వార్ వన్ సైడ్ కావాలని పట్టభద్రులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణ కు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదుర్కుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణంలోని క్రీడా మైదానంలో వాకర్స్ ను డీసీఎంఎస్ కాంప్లెక్స్ పట్ట భద్రులను విద్యానగర్ లో సూపర్ బజార్ అంబేద్కర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్లు వద్ద ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గొడిశాల రమేష్ డివిజన్ ఇంచార్జి ఆధ్వర్యంలో ఎర్ర శ్రీధర్, గదేపాక కుమార్ రాజా, మిడి దొడ్డి విజయ్ , అంతడుపుల శ్రీనివాస్ విస్తృత ప్రచారం నిర్వహించిన వారిలో ఉన్నారు.

## పదిర బ్రిడ్జి పై ప్రమాదంగా వున్న

# గుంత ను పూడ్చిన జర్నలిస్టులు








**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 18:** జనం కోసం జర్నలిస్టులు అనే నినాదంతో సామాజిక సేవలో తాము భాగస్వాములం అవుతామని నిరూపించిన ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులు సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి లోని పదిర బ్రిడ్జి సమీపంలోని రహదారిపై పెద్ద గుంత ఏర్పడి ప్రయాణానికి ప్రమాదంగా మారింది.ప్రధాన రహదారిపై ప్రమాద కర గుంత ఏర్పడటం పలువురు ఆందోళన వ్యక్తం చేయడంతో పత్రికల్లో వార్తలు ప్రచురితమైన అధికారులు, నాయకులు ఆ గుంత ను పూడ్చడంలో ఎవరూ పట్టించుకోక పోవడంతో అట్టి గుంత అలాగే మిగిలి పోయినందుకు ప్రజల ప్రాణాల పై ఎవరికి పట్టింపు లేకుండా పోయిందని వందలాది వాహనాలు ఆ బ్రిడ్జి పై నుండి వెళుతుంటాయని బ్రిడ్జి కి ప్రక్కనే ఎర్పడ్డ పెద్ద గుంత ఆర్ అండ్ బి అధికారుల స్థానిక నేతల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అలాగే మిగిలిపోయి వుండటాన్ని గుర్తించిన ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ కు చెందిన జర్నలిస్టులు తామున్నామంటూ ముందుకు వచ్చారు. ప్రజల ప్రాణాలు కాపాడాలని నిర్ణయించి ప్రజల కొరకు జర్నలిస్టు అనే నినాదంతో పదిర బ్రిడ్జి పై ఏర్పడ్డ గుంతను పూడ్చడానికి అవసరమయిన కంకర,సిమెంట్ మిక్చర్ ను జర్నలిస్టులు శ్రమదానం చేసి గుంతను పూడ్చి వేశారు. ప్రమాదకర గుంతతో ప్రజల ప్రాణాలు పోకుండా ముందుకు వచ్చి శ్రమదానం చేసిన జర్నలిస్టులను పలువురు అభినందించారు.

## దేశ వ్యాప్తంగా బిసి కుల గణన చేపట్టాలి

# బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18:** దేశ వ్యాప్తంగా జరిగే కుల గణనలో బిసి కుల గణన ను ప్రత్యేకంగా చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మెట్ పల్లి లో సోమవారం రాత్రి విలేకరులతో మాట్లాడుతూ కుల గణనలో బీసీ లెక్కలు తీసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లను పెంచాలని డిమాండ్ చేశారు. రాయితీ లతో రాజీ పడకుండా బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. కులాలుగా ఐక్యమై రాజకీయంగా బీసీలు సంఘటితం కావాలని, జెండాలు మోసే పదవులు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటెడ్ పోస్టుల్లో, పాలనాపరమైన పదవుల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జన గణనలో బిసి కుల గణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిసిల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి 50 వేల కోట్ల నిధులను కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి, నాయకులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, ఖాజా అజీమ్, ఆకుల ప్రవీణ్, అంగడి పురుషోత్తం బంగారు కళ్ళ కిషోర్ విజయ్ పటేల్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సేఫ్టీలో తెలంగాణ ముందుండాలి

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడు తుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్లైన్. పూర్తి స్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. మేం గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించామని అన్నారు. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన డీజీపీ, సైబర్ బ్యూరో డైరెక్టర్ని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు సీఎస్బీ బృందాన్ని అభి నందిస్తున్నా. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేం దుకు మనమంతా కలిసి పని చేద్దామని అన్నారు. నేరాల విధానం వేగంగా మారుతోంది. సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కో వడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి . సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది . కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలో పేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అయన అన్నారు.